ESHAGNA
ఛానల్‌కి సంబంధించిన Pvt Ltd ( Broadcasting ), MSME , Trademark , Food License (Fssai) , ISI License , RNI , Trust (12A-80G) , రిజిస్ట్రేషన్ చేయబడును
RTMP సర్వర్ KEY, E పేపర్ వెబ్సైట్, న్యూస్ వెబ్సైట్ చేయబడును.

Registered No : APTEL/25/A1201


# గాయత్రి వార్తలు

జాతీయ తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను
గాయత్రి వార్తలు జాతీయ తెలుగు దినపత్రికలో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాలలో పనిచేయుటకు ఆసక్తి గల విలేకరులు కావలెను.
అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
యం. నాగేశ్వర రావు
ఎడిటర్ గాయత్రి వార్తలు
సెల్: 73860 45673

PUBLISHED FROM : DELHI - MAHARASHTRA - ANDHRA PRADESH - TELANGANA - KARNATAKA - TAMILANADU - GOA - LOCKNOW - EDITOR : M. NAGESWARARAO

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ శనివారం 22-11-2025 సంపుటి : 1 సంచిక :156 ఎడిటర్ : యం నాగేశ్వరరావు పేజీలు : 4 వెల రు : 2/-



## రాష్ట్రానికి తుఫాన్ ముప్పు..!

- మరో బాంబ్ పేల్చిన అమరావతి వాతావరణ కేంద్రం..
- ఇది పశ్చిమ-వాయువ్య దిశగా కదిలి నవంబర్ 24 నాటికి
- దక్షిణ బంగాళాఖాతం మధ్య భాగాలలో వాయుగుండంగా బలపడనుంది
- తదుపరి 48 గంటల్లో నైరుతి బంగాళాఖాతంలో తుఫానుగా మారి..
- ఆంధ్రప్రదేశ్ తీరం వైపు కదిలే అవకాశం ఉందని వెల్లడి
- నవంబర్ 26 నుంచి 29 మధ్య కాలంలో తీరప్రాంత ఆంధ్రప్రదేశ్,
- రాయలసీమలో మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది

శనివారం నాటికి ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని విపత్తుల వాతవరణ శాఖ అధికారులు తెలిపారు. తదుపరి 48 గంటల్లో మరింత బలపడి పశ్చిమ-వాయువ్య దిశగా కదిలే అవకాశం ఉంది. ఇది తుఫాన్‌గా బలపడే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది..

22 నవంబర్ 2025న ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని అమరావతి వాతావరణ కేంద్రం తెలిపింది. ఇది పశ్చిమ-వాయువ్య దిశగా కదిలి నవంబర్ 24 నాటికి దక్షిణ బంగాళాఖాతం మధ్య భాగాలలో వాయుగుండంగా బలపడనుంది. ఆపై పశ్చిమ వాయువ్య దిశగా కదులుతూ, తదుపరి 48 గంటల్లో నైరుతి బంగాళాఖాతంలో తుఫానుగా మారి.. ఆంధ్రప్రదేశ్ తీరం వైపు కదిలే అవకాశం ఉందని వెల్లడించింది. దీని ప్రభావంతో నవంబర్ 26 నుంచి 29 మధ్య కాలంలో తీరప్రాంత ఆంధ్రప్రదేశ్, రాయలసీమలో మోస్తరు వర్షాలు కురిసే

..2వ పేజీలో



## చంద్రబాబు నిద్రను డిసైడ్ చేసేది

# ఈ ఆరా రింగే !!

- ప్రతిరోజు ఏ ఆహారం తీసుకోవాలి అనే దానిపై కూడా ఒక అవగాహన వస్తుంది
- రాబోయే కాలంలో ఇలాంటి సదుపాయాలను మీకు కూడా అందిస్తాం
- రానున్న కాలంలో రాష్ట్రంలో ప్రజలు ఆసుపత్రులకు పరిగెత్తుకు వెళ్ళాల్సిన అవసరం ఉండదు
- ప్రతి టెస్ట్ ఇంటి దగ్గరే చేసుకుని అవసరం అయితే మాత్రమే ఆసుపత్రికి వెళ్ళాల్సిన అవసరాన్ని కలుగజేసే విధంగా చర్యలు తీసుకుంటాం...
- టెక్నాలజీని ఉపయోగించి ఏఐ ద్వారా ప్రతి విషయాన్ని ప్రజలకు చేరవేసే విధంగా చర్యలకు శ్రీకారం చుడుతున్నాం
- మొత్తం మీద తన వేలికున్న రింగు సీక్రెట్‌ను ఆయన రైతులతో పంచుకున్నారు

కడప జిల్లాలోని పెండ్లిమర్రి గ్రామంలో రైతులతో జరిగిన రచ్చబండ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు చాలా ఆసక్తికర విషయాలను మాట్లాడారు.. ప్రస్తుతం ఉన్న టెక్నాలజీ , దానిని రైతులు ఉపయోగించుకోవలసిన విధానాలను ఆయన వివరించారు ఏ విధమైన పంటలు

..2వ పేజీలో

## రాష్ట్రపతి, గవర్నర్లకు గడువు విధించడం...

# తగదు..!!

## 'బిల్లుల' అంశంపై సుప్రీం కీలక తీర్పు

- సీజేఐ జస్టిస్ బి.ఆర్.గవాయ్ నేతృత్వంలోని రాజ్యాంగ ధర్మాసనం స్పష్టంచేసింది
- కారణం చెప్పకుండా గవర్నర్లు బిల్లులను వెనక్కి పంపలేరని వెల్లడించింది
- గతంలో ద్విసభ్య ధర్మాసనం ఇచ్చిన తీర్పును సీజేఐ ధర్మాసనం పక్కనబెట్టింది
- గవర్నర్‌కు రాజ్యాంగపరంగా మూడు ఆప్షన్లు ఉంటాయి..
- కారణం చెప్పి బిల్లును రిజర్వ్‌లో పెట్టడం లేదా రాష్ట్రపతికి పంపడం
- నిరవధిక ఆలస్యం కొనసాగుతున్న సందర్భాల్లో న్యాయసమీక్ష పరిధిలోకి వస్తుంది
- ఆర్టికల్ 200 కింద గవర్నర్లకు విచక్షణాధికారం ఉంటుంది

2లో



దిల్లీ: రాష్ట్రాల శాసనసభలు ఆమోదించి పంపించిన బిల్లులకు సమ్మతి తెలిపే అంశంలో సుప్రీంకోర్టు గురువారం కీలక తీర్పు వెలువరించింది. ఈ విషయంలో రాష్ట్రపతి, గవర్నర్లకు న్యాయస్థానం గడువు విధించడంపై దేశ ప్రథమ పౌరురాలు ద్రౌపదీ ముర్ము సంధించిన ప్రశ్నల (ప్రెసిడెన్షియల్ రిఫరెన్స్)పై అత్యున్నత న్యాయస్థానం సమాధానమిచ్చింది. పెండింగ్ బిల్లుల ఆమోదం కోసం రాష్ట్రపతి, గవర్నర్లకు గడువును విధించడం తగదని సీజేఐ జస్టిస్ బి.ఆర్.గవాయ్ నేతృత్వంలోని రాజ్యాంగ ధర్మాసనం స్పష్టంచేసింది. అయితే, కారణం చెప్పకుండా గవర్నర్లు బిల్లులను వెనక్కి పంపలేరని వెల్లడించింది. ఈ మేరకు దీనిపై గతంలో ద్విసభ్య ధర్మాసనం ఇచ్చిన తీర్పును సీజేఐ ధర్మాసనం పక్కనబెట్టింది.

**సుప్రీం తీర్పులో కీలక అంశాలివే..**
గవర్నర్‌కు రాజ్యాంగపరంగా మూడు ఆప్షన్లు ఉంటాయి. 1. బిల్లులకు సమ్మతి తెలియజేయడం 2. కారణం చెప్పి బిల్లును రిజర్వ్‌లో పెట్టడం లేదా రాష్ట్రపతికి పంపడం 3. బిల్లును తిరస్కరించి అసెంబ్లీకి పంపడం ఈ మూడు ఆప్షన్లు ఎంచుకోవడంలో గవర్నర్ విచక్షణాధికారాన్ని ఉపయోగిస్తారు. ఇందుకు న్యాయస్థానాలు గడువు విధించడం సబబు కాదు. గవర్నర్ల విధుల నిర్వహణ వ్యవహారాల్లో కోర్టులు జోక్యం చేసుకోవు. కానీ, కారణం లేకుండా దీర్ఘకాలంగా బిల్లులను పెండింగ్‌లో ఉంచిన సందర్భాల్లో కోర్టులు పరిమిత విచక్షణతో వ్యవహరించొచ్చు. రాష్ట్రపతి విషయంలోనూ ఇదే వర్తిస్తుంది. నిరవధిక ఆలస్యం కొనసాగుతున్న సందర్భాల్లో అది న్యాయసమీక్ష పరిధిలోకి వస్తుంది. గవర్నర్ బిల్లును రాష్ట్రపతి (President)కి రిజర్వ్ చేసిన ప్రతిసారీ ఆర్టికల్ 143 కింద రాష్ట్రపతి సుప్రీంను సంప్రదించాల్సిన అవసరం లేదు. ఆర్టికల్ 200 కింద గవర్నర్లకు విచక్షణాధికారం ఉంటుంది. అయితే, దాన్ని

## నీతీశ్ 10.0.. బిహార్‌లో కొలువుదీరిన...

# ఎన్డీయే సర్కార్..!!

### జేడీయూ అధినేత నీతీశ్ కుమార్ ఆ రాష్ట్ర ముఖ్యమంత్రిగా పదోసారి ప్రమాణస్వీకారం

- నీతీశ్‌తో పాటు సామ్రాట్ చౌదరీ, విజయ్ కుమార్ సిన్హా పలువురు మంత్రులు ప్రమాణం
- ఈ కార్యక్రమానికి ప్రధాని మోదీ, కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్‌సింగ్, జేపీ నడ్డా తదితరులు హాజరు
- ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు సహా ఎన్డీయే పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు పాల్గొన్నారు
- ఎన్డీయే ఎమ్మెల్యేల సమావేశంలో శాసనసభాపక్ష నేతగా నీతీశ్‌ను ఎన్నుకున్నారు
- బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో నీతీశ్, మోదీల జోడీ సూపర్‌హిట్ కొట్టింది
- ఈ ఎన్నికల్లో అతిపెద్ద పార్టీగా భాజపా అవతరించింది..ఆ పార్టీ 101 సీట్లలో పోటీ చేసి 89 చోట్ల గెలుపొందింది
- దాని స్ట్రైక్‌రేట్ 88శాతంగా ఉంది. 101 సీట్లలోనే పోటీ చేసిన జేడీయూ 85 చోట్ల విజయం సాధించింది
- తాజాగా నీతీశ్ సహా 27 మంది మంత్రులుగా ప్రమాణం చేశారు..
- వారిలో 14 మంది భాజపా నుంచి ఉండగా.. 9 మంది జేడీయూకు చెందిన నేతలు
- ఇప్పుడు ఎన్డీయే కూటమి మళ్లీ ఆయనకే పగ్గాలు అప్పగించడంతో పదోసారి సీఎంగా ప్రమాణం

2లో



బిహార్‌లో ఎన్డీయే సర్కార్ కొలువుదీరింది. జేడీయూ అధినేత నీతీశ్ కుమార్ గురువారం ఆ రాష్ట్ర ముఖ్యమంత్రిగా పదోసారి ప్రమాణస్వీకారం చేశారు. పట్నాలోని గాంధీ మైదానంలో నీతీశ్‌తో పాటు సామ్రాట్ చౌదరీ, విజయ్ కుమార్ సిన్హా, పలువురు మంత్రులు ప్రమాణం చేశారు. వారిద్దరికి ఉప ముఖ్యమంత్రి పదవులు దక్కాయి. ఈ కార్యక్రమానికి ప్రధాని మోదీ, కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్‌సింగ్, జేపీ నడ్డా తదితరులు హాజరయ్యారు. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు సహా ఎన్డీయే పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు పాల్గొన్నారు. బుధవారం జరిగిన ఎన్డీయే ఎమ్మెల్యేల సమావేశంలో శాసనసభాపక్ష నేతగా నీతీశ్‌ను ఎన్నుకున్నారు. తాను ఎన్నిక కాగానే సీనియర్ నేతలు వెంట రాగా నీతీశ్.. గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్‌ఖాన్ వద్దకు వెళ్లి, రాజీనామా



## అక్రమాస్తుల కేసు.. సీబీఐ కోర్టులో..

# విచారణకు హాజరైన జగన్

### విచారణ అనంతరం జగన్ అక్కడి నుంచి లోటస్‌పాండ్‌కు వెళ్లిపోయారు

- ఈ కేసులో 2013 సెప్టెంబర్ నుంచి జగన్ బెయిల్‌పై ఉన్నారు
- ఇప్పుడు కూడా వ్యక్తిగత హాజరు నుంచి తనకు మినహాయింపు ఇవ్వాలని ఆయన కోరగా సీబీఐ తీవ్రంగా వ్యతిరేకించింది
- ఆరేళ్లుగా జగన్ కోర్టుకు ప్రత్యక్షంగా హాజరవడం లేదు
- ఈ కేసుల్లో డిశ్చార్జి పిటిషన్లపై రోజువారీ విచారణ జరుగుతున్నందున.. ప్రత్యక్షంగా హాజరవ్వాలని తెలిపిన సీబీఐ...

హైదరాబాద్: అక్రమాస్తుల కేసులో వైకాపా అధ్యక్షుడు, మాజీ సీఎం జగన్ సీబీఐ ప్రత్యేక కోర్టుకు హాజరయ్యారు. న్యాయమూర్తి ఎదుట విచారణకు వచ్చారు. విజయవాడ నుంచి బేగంపేట ఎయిర్‌పోర్టుకు వచ్చి అక్కడి నుంచి నాంపల్లిలోని కోర్టుకు ఆయన చేరుకున్నారు. విచారణ అనంతరం జగన్ అక్కడి నుంచి లోటస్ పాండ్‌కు వెళ్లిపోయారు. మరోవైపు వైకాపా నేత పేర్ని నాని, మరో ముగ్గురు నేతలను కోర్టు లోపలికి పోలీసులు అనుమతించలేదు. దీంతో వారు గేట్ వద్దే నిలుచున్నారు. ఈ కేసులో 2013 సెప్టెంబర్ నుంచి జగన్ బెయిల్‌పై ఉన్నారు. ఇప్పుడు కూడా వ్యక్తిగత హాజరు నుంచి తనకు మినహాయింపు ఇవ్వాలని ఆయన కోరగా సీబీఐ తీవ్రంగా వ్యతిరేకించింది. ఆరేళ్లుగా జగన్ కోర్టుకు ప్రత్యక్షంగా హాజరవడం లేదని, ఈ కేసుల్లో డిశ్చార్జి



పిటిషన్లపై రోజువారీ విచారణ జరుగుతున్నందున ప్రత్యక్షంగా హాజరవ్వాలని సీబీఐ తెలిపింది. దీంతో ఈ నెల 21 లోగా వ్యక్తిగతంగా హాజరవ్వాలని కోర్టు ఆదేశించింది. ఈ నేపథ్యంలో ఒకరోజు ముందే ఆయన కోర్టుకు హాజరయ్యారు.

# నీతీశ్ 10.0.. బిహార్‌లో కొలువుదీరిన ఎన్డీయే సర్కార్..!!



**(మొదటిపేజి తరువాయి)** సమర్పించిన సంగతి తెలిసిందే. బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో నీతీశ్, మోదీల జోడీ సూపర్‌హిట్ కొట్టింది. మొత్తం 243 అసెంబ్లీ సీట్లకు గానూ నీతీశ్ కుమార్ నేతృత్వంలోని ఎన్డీయే 202 సీట్లు దక్కించుకున్న సంగతి తెలిసిందే. ఈ ఎన్నికల్లో అతిపెద్ద పార్టీగా భాజపా అవతరించింది. ఆ పార్టీ 101 సీట్లలో పోటీ చేసి 89 చోట్ల గెలుపొందింది. దాని స్ట్రైక్‌రేట్ 88శాతంగా ఉంది. 101 సీట్లలోనే పోటీ చేసిన జేడీయూ 85 చోట్ల విజయం సాధించింది. తాజాగా నీతీశ్ సహా 27 మంది మంత్రులుగా ప్రమాణం చేశారు. వారిలో 14 మంది భాజపా నుంచి ఉండగా.. 9 మంది జేడీయూకు చెందిన నేతలు. లోక్ జన్‌శక్తి (రాంవిలాస్) నుంచి ఇద్దరు, రాష్ట్రీయ లోక్ మోర్చా (ఆర్ఎల్ఎం), హిందుస్థానీ అవామ్ మోర్చా (హెచ్ఏఎం) నుంచి ఒక్కొక్కరికి మంత్రి పదవులు దక్కాయి. బిహార్‌లో అత్యధిక కాలం పనిచేసిన సీఎం నీతీశ్ కుమార్.. ఇప్పటివరకు దాదాపు 19 ఏళ్లు పదవిలో ఉన్నారు. 2000 సంవత్సరంలో ఏడు రోజులు మాత్రమే సీఎంగా పనిచేశారు. ఇప్పుడు ఎన్డీయే కూటమి మళ్లీ ఆయనకే పగ్గాలు అప్పగించడంతో పదోసారి సీఎంగా ప్రమాణం చేశారు.

## రాష్ట్రపతి, గవర్నర్లకు గడువు విధించడం తగదు

**(మొదటిపేజి తరువాయి)** అపరిమితంగా వినియోగించలేరు.

**పెండింగ్ బిల్లుల అంశం పూర్వాపరాలివీ..** శాసనసభలు ఒకటికి రెండుసార్లు ఆమోదించిన బిల్లులను గవర్నర్లు ఆమోదం తెలపకుండా కాలయాపన చేయడం, రాష్ట్రపతి పరిశీలనలో ఉన్నవీ తీవ్ర జాప్యానికి గురికావడంపై ఈ ఏడాది ఏప్రిల్‌లో సుప్రీంకోర్టు సంచలన నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈ అంశంలో గవర్నర్‌తో పాటు రాష్ట్రపతికీ గడువు విధించింది. గరిష్ఠంగా మూడు నెలల్లోగా ఆ బిల్లులను ఆమోదించడమో, తిప్పి పంపించడమో చేయాలని జస్టిస్ జె.బి.పార్దీవాలా, జస్టిస్ ఆర్.మహాదేవన్ ధర్మాసనం నిర్దేశించింది. దీంతో రాజ్యాంగ అధికరణం 143(1) ప్రకారం తనకున్న అధికారాన్ని వినియోగిస్తూ రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము మే నెలలో పలు ప్రశ్నలతో సీజేఐకి లేఖ రాశారు. రాష్ట్రపతి విచక్షణ అధికారాల పరిధిలోకి వచ్చే రాష్ట్రాల బిల్లులకు ఆమోదం తెలిపే అంశంలో న్యాయస్థానం గడువు విధించడం ఎంతవరకు న్యాయ సమ్మతమో తెలపాలంటూ సుప్రీంకోర్టు అభిప్రాయాన్ని కోరారు. దీనిపై సీజేఐ నేతృత్వంలోని రాజ్యాంగ ధర్మాసనం ఏర్పాటైంది. పది రోజుల పాటు అన్ని పక్షాల వాదనలను ఆలకించిన ధర్మాసనం సెప్టెంబరు 11న తీర్పు రిజర్వు చేసింది. ఈ విషయంలో రాష్ట్రపతి, గవర్నర్లకు గడువు విధించలేమంటూ తాజాగా తీర్పు వెలువరించింది.

## తిరుమల భక్తులకు అలర్ట్

### వైకుంఠ ద్వార దర్శనాలపై అప్ డేట్

తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి వైకుంఠ ద్వార దర్శనాలకు సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకుంది. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు ఈ ఏడాది సామాన్య



భక్తులకు అధిక ప్రాధాన్యత కల్పించేలా దర్శన సమయాలను కేటాయించింది. డిసెంబర్ 30 నుంచి జనవరి 8 వరకు 10 రోజుల పాటు వైకుంఠ ద్వార దర్శనాలను కొనసాగించాలని పాలకమండలి నిర్ణయించింది. మొత్తం 182 గంటల దర్శన సమయంలో 164 గంటలు సామాన్య భక్తులకు సర్వదర్శనం కల్పించేందుకు టీటీడీ నిర్ణయం తీసుకుంది. ఇది సీఎం ఆదేశాల మేరకు సామాన్య భక్తులకు ప్రాధాన్యత ఇస్తామంది. గతంలో తిరుపతిలోని కౌంటర్లలో ఆఫ్ లైన్‌లో వైకుంఠ ద్వార దర్శనం టోకెన్లను జారీ చేసే విధానాన్ని ఈసారి రద్దు చేశారు. గతేడాది తిరుపతిలోని కౌంటర్ల వద్ద జరిగిన తొక్కిసలాట సంఘటనను దృష్టిలో ఉంచుకుని, భక్తులకు ఇబ్బందులు కలగకుండా, పారదర్శకత కోసం ఈ నిర్ణయం తీసుకున్నారు. సామాన్య భక్తుల కోసం ఉద్దేశించిన సర్వదర్శనం టోకెన్ల కేటాయింపులో టీటీడీ కొత్త విధానాన్ని అమలు చేస్తోంది. డిసెంబర్ 30, 31, జనవరి 1న దర్శనాలకు సంబంధించి మొదటి మూడు రోజులకు ఈ-డిప్ ద్వారా టికెట్లను కేటాయించనున్నారు. నవంబర్ 27 నుంచి డిసెంబర్ 1 వరకు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. డిసెంబర్ 2న ఆన్‌లైన్ డిప్ ద్వారా టోకెన్లను కేటాయిస్తారు. టోకెన్లను టీటీడీ వెబ్‌సైట్, యాప్, వాట్సాప్ ద్వారా మాత్రమే జారీ చేస్తారు. ఆఫ్ లైన్ విధానాన్ని పూర్తిగా రద్దు చేశారు. వైకుంఠ ఏకాదశి, ద్వాదశి, జనవరి 1న శ్రీవాణి ట్రస్ట్, రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శనాలను టీటీడీ రద్దు చేసింది. 10 రోజుల పాటు ప్రొటోకాల్ దర్శనాలకు మాత్రమే అనుమతి ఉంటుంది. మిగిలిన అన్ని బ్రేక్ దర్శనాలను టీటీడీ రద్దు చేసింది.

## తితిదే మాజీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డిని విచారిస్తున్న సిట్



**హైదరాబాద్:** కల్తీ నెయ్యి వ్యవహారంలో తితిదే మాజీ ఛైర్మన్, ఎంపీ వైవీ సుబ్బారెడ్డిని ఏపీ సిట్ అధికారులు విచారిస్తున్నారు. హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో ప్రశ్నిస్తున్నారు. ఈ కేసులో ఇప్పటికే వైవీ సుబ్బారెడ్డి మాజీ పీఏ చిన్న అప్పన్నను సిట్ విచారించింది. అతడు ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా సుబ్బారెడ్డిని మరింత లోతుగా అధికారులు ప్రశ్నిస్తున్నట్లు సమాచారం.

# గుడ్ న్యూస్.. మళ్లీ తగ్గిన బంగారం, వెండి ధరలు..

భారీగా పెరిగిన బంగారం ధరలు క్రమంగా దిగివస్తున్నాయి.. ఏకంగా లక్షా 30 వేల మార్క్ దాటి పరుగులు పెట్టిన ధరలు.. ఆ తర్వాత 10 వేల వరకు తగ్గాయి.. ఈ క్రమంలోనే.. మళ్లీ తగ్గినట్లే తగ్గి.. పెరిగాయి.. అయితే.. వారం నుంచి అంతర్జాతీయంగా బంగారం ధరలు తగ్గుతుండటంతో.. దేశీయంగా కూడా గోల్డ్ ధరలు తగ్గుతున్నాయి..



భారీగా పెరిగిన బంగారం ధరలు క్రమంగా దిగివస్తున్నాయి.. ఏకంగా లక్షా 30 వేల మార్క్ దాటి పరుగులు పెట్టిన ధరలు.. ఆ తర్వాత 10 వేల వరకు తగ్గాయి.. ఈ క్రమంలోనే.. మళ్లీ తగ్గినట్లే తగ్గి.. పెరిగాయి.. అయితే.. వారం నుంచి అంతర్జాతీయంగా బంగారం ధరలు తగ్గుతుండటంతో.. దేశీయంగా కూడా గోల్డ్ ధరలు తగ్గుతున్నాయి.. గత వారం రోజుల్లోనే.. బంగారం పది గ్రాములపై రూ.5 వేల వరకు ధర తగ్గింది.. బుధవారం పెరిగిన బంగారం, వెండి ధరలు.. గురువారం తగ్గాయి.. బంగారం 10 గ్రాములపై రూ.170 వరకు తగ్గగా.. వెండి కిలోపై రూ.3వేల వరకు ధర తగ్గింది. అయితే.. ప్రపంచవ్యాప్తంగా చోటుచేసుకుంటున్న పరిణామాల ప్రకారం.. పసిడి, వెండి ధరలు మరింత తగ్గే అవకాశం ఉందని బులియన్ మార్కెట్ నిపుణులు పేర్కొంటున్నారు.. పలు వెబ్‌సైట్ల ఆధారంగా.. గురువారం (నవంబర్ 20 2025) ఉదయం వరకు నమోదైన ధరల ప్రకారం.. దేశీయంగా బంగారం, వెండి రేట్లు ఈ కింది విధంగా ఉన్నాయి. 24 క్యారెట్ల బంగారం 10 గ్రాములపై రూ.170 మేర ధర తగ్గి రూ.1,24,690 గా ఉంది. 22 క్యారెట్ల గోల్డ్ 10 గ్రాములపై రూ.150 మేర ధర తగ్గి రూ.1,14,300 గా ఉంది. వెండి కిలోపై రూ.5వేల మేర ధర తగ్గి రూ.1,65,000 లుగా ఉంది.

**తెలుగు రాష్ట్రాల్లో బంగారం, వెండి ధరలు ఇలా..** హైదరాబాద్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,24,690 ఉంటే.. 22 క్యారెట్ల 10గ్రాముల ధర రూ.1,14,300 ఉంది.. కిలో వెండి ధర రూ.1,73,000 ఉంది. విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల గోల్డ్ 10 గ్రాముల ధర రూ.1,24,690, 22 క్యారెట్ల ధర రూ.1,14,300 గా ఉంది. కిలో వెండి ధర రూ.1,73,000 లుగా ఉంది. ఢిల్లీలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,24,840 లు ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ.1,14,450 గా ఉంది. వెండి కిలో ధర రూ.1,65,000 లుగా ఉంది. ముంబైలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,24,690 లు ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ.1,14,300 గా ఉంది. వెండి కిలో ధర రూ.1,65,000 లుగా ఉంది. చెన్నైలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,25,460 లు ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ.1,15,000 గా ఉంది. వెండి కిలో ధర రూ.1,73,000 లుగా ఉంది. కాగా.. బంగారం, వెండి ధరలు అన్ని నగరాల్లో ఒకే విధంగా ఉండవు. స్థానిక డిమాండ్, సరఫరా, అలాగే రాష్ట్ర పన్నులు, తదితర అంశాల ప్రకారం ఎప్పటికప్పుడు మారుతుంటాయి.. అందుకే అన్ని ప్రధాన నగరాల్లో కూడా ధరల్లో వ్యత్యాసాలు ఉంటాయి. ఒకవేళ మీకు బంగారం, వెండి ధరల లేటెస్ట్ అప్‌డేట్ గురించి తెలుసుకోవాలంటే ఈ మొబైల్ నెంబర్‌కు 8955664433కు మిస్డ్ కాల్ ఇవ్వవచ్చు.

## రాష్ట్రానికి తుఫాన్ ముప్పు..!

**(మొదటిపేజి తరువాయి)** అవకాశం ఉంది. 26వ తేదీన ఒకటి లేదా రెండు చోట్ల భారీ వర్షాలు... 27, 28 తేదీల్లో ఒకటి లేదా రెండు చోట్ల భారీ నుంచి అతి భారీ వర్షాలు.. 29న ఒకటి లేదా రెండు చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. 30వ తేదీన కోస్తా ఆంధ్రప్రదేశ్‌లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. దీంతో అప్రమత్తంగా ఉండాలని.. ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అధికారులు సూచించారు. ఇక గురువారం (20-11-2025) ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. శుక్రవారం కృష్ణా, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది.

# చంద్రబాబు నిద్రను డిసైడ్ చేసేది ఈ ఆరా రింగే !!

**(మొదటిపేజి తరువాయి)** పండించాలి .. ప్రజా ఆరోగ్యాన్ని ఎలా కాపాడాలి ఎరువులు, రసాయన పదార్థాలు లేకుండా ఏ విధమైన పంటలను పండిస్తే మనిషి ఆరోగ్యంగా ఉంటాడో ఆయన తెలిపారు.. అంతేకాకుండా పాతకాలంలో ఏ విధమైన పద్ధతులను వాడి పంటలను పండించారు ఇప్పుడు ఏ విధంగా పంటలను పండిస్తున్నారని గతంలో ఎరువులు రసాయనాలతో పండించిన పంటల వలన ఆరోగ్యాలు ఏ విధంగా దెబ్బతిన్నాయో కూడా ఆయన రైతులకు వివరించారు.. అయితే మారిన టెక్నాలజీ తాను ఏ విధంగా ఉపయోగించుకుంటున్నాను అనే విషయంపై రైతులతో మాట్లాడుతూ తన వేలికి ఉన్న ఉంగరం పై ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు.. నా చేతికి ఉన్న రింగు మంత్రాల రింగు కాదని ఇది నా ఆరోగ్యం గురించి తాను ఎన్ని గంటలు నిద్రపోయాను, ఎన్ని గంటలు నిద్ర పోవాలి, నా శరీరంలో ఉన్న అలసత్వం అవన్నీ తెలుపుతుందని... అంతేకాకుండా తన శరీరంలో ఉన్న ఎలక్ట్రికల్ డివైస్ గురించి కూడా చంద్రబాబు మాట్లాడారు అది సెన్సార్ తో పనిచేస్తుందని ఎంత తినాలి, ఏమి తినాలి, శరీరంలో ఉన్న షుగర్ లెవెల్స్



ఏ విధంగా ఉన్నాయి వాటి పరిమాణం ఎంత అనే దానిని పూర్తిస్థాయి అంచనా వేసి చెబుతుందని దాని ద్వారా ప్రతిరోజు ఏ ఆహారం తీసుకోవాలి అనే దానిపై కూడా ఒక అవగాహన వస్తుందని ఆయన రైతులకు వివరించారు.. రాబోయే కాలంలో ఇలాంటి సదుపాయాలను మీకు కూడా అందిస్తానని సీఎం చంద్రబాబు తెలిపారు. రానున్న కాలంలో రాష్ట్రంలో ప్రజలు ఎవరు ఆసుపత్రులకు పరిగెత్తుకు వెళ్ళాల్సిన అవసరం ఉండదని .. ప్రతి టెస్ట్ ఇంటి దగ్గరే చేసుకుని అవసరం అయితే మాత్రమే ఆసుపత్రికి వెళ్లాల్సిన అవసరాన్ని కలుగజేసే విధంగా చర్యలు తీసుకుంటామని దీన్ని టెక్నాలజీని ఉపయోగించి ఏఐ ద్వారా ప్రతి విషయాన్ని ప్రజలకు చేరవేసే విధంగా చర్యలకు శ్రీకారం చుడుతున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు .. మొత్తం మీద తన వేలికున్న రింగు సీక్రెట్ ను ఆయన రైతులతో పంచుకున్నారు.

# లాభాల్లో ముగిసిన సూచీలు..

**ముంబయి:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలకు తోడు ఫైనాన్షియల్, ఆయిల్ అండ్ గ్యాస్ స్టాక్స్‌లో కొనుగోళ్ల మద్దతుతో సూచీలు రాణించాయి. హెచ్‌డీఎఫ్‌సీ, రిలయన్స్ ఇండస్ట్రీస్ సూచీలకు దన్నుగా నిలిచాయి. ఈ క్రమంలోనే గతేడాది సెప్టెంబర్‌లో నమోదు చేసిన రికార్డు గరిష్ఠాలకు కాస్త దూరంలో నిలిచాయి. సెన్సెక్స్ ఉదయం 85,470.92 పా



యింట్ల వద్ద (క్రితం ముగింపు 85,186.47) లాభాల్లో ప్రారంభమైంది. రోజంతా లాభాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 85,801.70 వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 446.21 పాయింట్ల లాభంతో 85,632.68 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 139.50 పాయింట్ల లాభంతో 26,192.15 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 88.71గా ఉంది. గతేడాది సెప్టెంబర్ 27న సెన్సెక్స్ 85,978 పాయింట్ల వద్ద జీవనకాల గరిష్ఠాలను తాకగా.. నిఫ్టీ 26,277 వద్ద ఆల్‌టైమ్ గరిష్ఠాలను నమోదు చేసింది. సెన్సెక్స్ 30 సూచీలో బజాజ్ ఫైనాన్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, రిలయన్స్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, టెక్ మహీంద్రా షేర్లు ప్రధానంగా రాణించాయి. ఏషియన్ పెయింట్స్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, టైటాన్, హిందుస్థాన్ యూనిలీవర్, కోటక్ మహీంద్రా బ్యాంక్ షేర్లు నష్టాలు చవిచూశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 64.14 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 4063 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

## బంగ్లా ఎన్నికలు.. ఇక కేర్‌టేకర్ ప్రభుత్వాల కిందే..

బంగ్లాదేశ్‌లో విద్యార్థుల అల్లర్ల నేపథ్యంలో మాజీ ప్రధాని హసీనా సర్కారు కుప్పకూలిన అనంతరం.. యూనస్ నేతృత్వంలో కేర్‌టేకర్ ప్రభుత్వం ఏర్పడిన సంగతి తెలిసిందే.



యూనస్ ప్రభుత్వ అధికారాలను విస్తృతం చేసేలా.. ఆ దేశంలోని సుప్రీంకోర్టు తాజాగా సంచలన తీర్పు వెలువరించింది. పార్టీయేతర కేర్‌టేకర్ ప్రభుత్వ వ్యవస్థను పునరుద్ధరిస్తున్నట్లు తెలిపింది. ఎన్నికల సమయంలో నిష్పాక్షికంగా పనిచేసే కేర్‌టేకర్ ప్రభుత్వ వ్యవస్థను రద్దు చేస్తూ 2011లో సుప్రీం తీర్పునిచ్చింది. తాజాగా ఆ తీర్పు చట్టవిరుద్ధమని అత్యున్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది. ప్రధాన న్యాయమూర్తి రెఫాత్ అహ్మద్ నేతృత్వంలోని ఏడుగురు సభ్యులతో కూడిన అప్పిలేట్ డివిజన్ గురువారం ఈ తీర్పును వెలువరించింది. 1996లో ఈ కేర్‌టేకర్ ప్రభుత్వ వ్యవస్థను ప్రవేశపెట్టారు. పార్టీతో సంబంధం లేకుండా నిష్పాక్షికంగా, స్వేచ్ఛగా ఎన్నికలు జరిగేలా చూడటం దీని ప్రధాన విధి. ఇది మొత్తం 90 రోజులు అధికారంలో ఉంటుంది. తాజా తీర్పు నేపథ్యంలో ప్రస్తుతం యూనస్ నేతృత్వంలో ఉన్న కేర్‌టేకర్ ప్రభుత్వం ఆధ్వర్యంలోనే 13వ పార్లమెంటు ఎన్నికలు జరగనున్నాయి. ఆ తర్వాత సుప్రీం తీర్పు ప్రకారం.. 14వ పార్లమెంటు ఎన్నికల నుంచి కేర్‌టేకర్ ప్రభుత్వ వ్యవస్థ అమల్లోకి వస్తోంది. బంగ్లా మాజీ ప్రధాని షేక్ హసీనాకు ఆ దేశంలోని అంతర్జాతీయ నేర విచారణ ట్రైబ్యునల్ (ఐసీటీ) మరణశిక్ష విధిస్తూ సంచలన తీర్పు ప్రకటించిన సంగతి తెలిసిందే. గతేడాది జరిగిన ఆందోళనల సమయంలో మానవత్వానికి వ్యతిరేకంగా నేరాలకు పాల్పడ్డారనే కేసుపై హసీనాతో పాటు ఆమె సన్నిహితులపైనా ఐసీటీ ఈ తీర్పునిచ్చింది. ఈ క్రమంలోనే హసీనాను ఎలాగైనా స్వదేశానికి రప్పించాలని యూనస్ సర్కారు పట్టుదలతో ఉంది. ప్రస్తుతం ఆమె భారత్‌లో ఉంది. హసీనాను తమకు అప్పగించాలని యూనస్ ప్రభుత్వం కోరుతున్నప్పటికీ.. భారత్ విముఖత చూపుతోంది. ఈ క్రమంలో యూనస్ ప్రభుత్వానికి అనుకూలించేలా ఆ దేశ సుప్రీం ఇలాంటి తీర్పునివ్వడం గమనార్హం.

### రెస్టరంట్లు, అపార్ట్‌మెంట్లలోకి ఆధార్ ఉంటేనే ఎంట్రీ?..

# త్వరలో కొత్త నిబంధన

రోజువారీ జీవితంలో ఆధార్ వినియోగం సర్వ సాధారణమైపోయింది. రానున్న రోజుల్లో దీని వాడకం మరింత పెరిగే సూచనలు కనిపిస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం ఓ కీలక మార్పు తీసుకురానుండటమే అందుకు కారణం. దీంతో హోటల్, రెస్టరెంట్, అపార్ట్‌మెంట్ ఇలా ఎక్కడికి వెళ్లినా ఆధార్ యాక్సెస్ తప్పనిసరి అవ్వొచ్చు. ఆ మేరకు 'యూనిక్ ఐడెంటిఫికేషన్ అథారిటీ ఆఫ్ ఇండియా' (UIDAI) త్వరలో కొత్త విధానం తీసుకురా




నుంది. అదే ఆఫ్‌లైన్ వెరిఫికేషన్ (Aadhaar offline verification). దీనికి సంబంధించి కొత్త యాప్‌ను తీసుకురాబోతున్నట్లు ఇటీవలే ప్రకటించింది.

**దుర్వినియోగం కాకుండా..** ఇప్పుడు కూడా చాలా ప్రదేశాల్లో ఆధార్ తప్పనిసరి నిబంధన ఉంది. అలాంటి చోట ఒరిజినల్ ఆధార్‌ను చూపించడంతోపాటు జిరాక్స్ కాపీని ఇవ్వాల్సి వస్తోంది. దీనివల్ల వ్యక్తుల కీలక వివరాలు దుర్వినియోగమవుతున్నాయి. దీన్ని నివారించడం కోసం ఆధార్ కార్డుపై వివరాలేమీ లేకుండా కేవలం క్యూఆర్ కోడ్, ఫొటో మాత్రమే ఉండేలా మార్పు తీసుకొచ్చే యోచనలో కేంద్రం ఉంది. అలాగే ఆఫ్‌లైన్ (Aadhaar offline verification) ఐడీ చెక్‌ను కూడా ప్రవేశపెడితే ఆధార్ హార్డ్ కాపీలు చూపించాల్సిన అవసరం ఉండదు.


**ఆఫ్‌లైన్ వెరిఫికేషన్ పనిచేసే విధానం...** UIDAI అధికారులు చెప్పిన ప్రకారం.. కొత్త ఆఫ్‌లైన్ ధ్రువీకరణ వ్యవస్థను పూర్తిగా క్యూర్ కోడ్ ఆధారంగా రూపొందిస్తారు. 'ప్రూఫ్ ఆఫ్ ప్రజెన్స్' అనే సరికొత్త సాంకేతికతను వాడతారు. UIDAI సర్వర్లకు కనెక్ట్ కాకుండానే ముఖాన్ని స్కాన్ చేసి వ్యక్తిని ధ్రువీకరించుకుంటారు. ఇది ప్రస్తుతం బ్యాంకులు వాడుతున్న ఫేస్ అథెంటికేషన్ కంటే భిన్నం. యాప్ విడుదలయ్యాక ఈ విధానం ఎలా పనిచేస్తుందో మరింత స్పష్టత వస్తుంది.

**ఎక్కడెక్కడ?...** ఈ ఆఫ్‌లైన్ వెరిఫికేషన్ (Aadhaar offline verification) విధానం అమల్లోకి వస్తే హోటళ్లు, రెస్టరంట్లు, లాడ్జ్‌లు, గేటెడ్ కమ్యూనిటీలు, ఆఫీసులు, డేటా కేంద్రాలు, ఆసుపత్రులు, పరీక్షల్లో విద్యార్థులు, సినిమా హాళ్లు, స్టేడియాలు, కచేరీలు.. ఇలా అనేక చోట్ల ఆధార్ యాక్సెస్‌తో ఎంట్రీకి అవకాశం ఉంది. దీనికి సంబంధించిన నిబంధనలను UIDAI త్వరలో విడుదల చేయనుంది.

**ఎవరైనా అప్లై చేసుకోవచ్చు...** చట్టపరంగా రిజిస్టర్ అయిన ఏ సంస్థ అయినా 'ఆఫ్‌లైన్ వెరిఫికేషన్ సీకింగ్ ఎంటిటీ (OVSE)'గా మారొచ్చు. దానికోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ ఆన్‌బోర్డింగ్ ప్రక్రియలో డాక్యుమెంట్ల ధ్రువీకరణ, సాంకేతికత అనుసంధానం, క్యూఆర్ కోడ్‌ల జనరేషన్ ఉంటాయి. దీనికి నామమాత్రపు ఫీజు వసూలు చేస్తామని UIDAI తెలిపింది. ప్రస్తుతానికి యాప్ టెస్టింగ్ చివరి దశలో ఉంది. త్వరలో ఇది అందుబాటులోకి వస్తుందని అధికారులు తెలిపారు.

## ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు ని కలిసి నియోజకవర్గంలో నూతనంగా చేపట్టబోయే "100 రోజులు - 100 గ్రామాలు కార్యక్రమం గురించి వివరించిన పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్







**గాయత్రి వార్తలు**
ప్రజల వద్దకే పాలన స్ఫూర్తితో ప్రజలతో మమేకమవుతూ ప్రజా సమస్యలను గ్రామంలోనే పరిష్కరించాలనే ఉద్దేశంతో కార్యక్రమాన్ని రూపొందించినట్టు ముఖ్యమంత్రి కి తెలిపిన ఎమ్మెల్యే.కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ను ఆవిష్కరించి పలు సలహాలు,సూచనలు చేసిన ముఖ్యమంత్రి ముఖ్యమంత్రి తో నియోజకవర్గ అభివృద్ధిపై పలు కీలక విషయాలు చర్చించిన ఎమ్మెల్యే. 100 రోజులు 100 గ్రామాలు కార్యక్రమాన్ని తలపెట్టినందుకు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ని ప్రత్యేకంగా అభినందించిన ముఖ్యమంత్రి

## రేపు కలెక్టరేట్ లో ఎస్సీ,ఎస్టీల కోసం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

**- జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా**

రేపు (22, నాలుగవ శనివారం) ఉదయం 10.30 గంటలకు కలెక్టరేట్ కార్యాలయంలో ఎస్సీ, ఎస్టీల కోసం ప్రత్యేక ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించనున్నామని జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా వెల్లడించారు. జిల్లాలోని ఎస్సీలు, ఎస్టీలు ప్రత్యేక పరిష్కార వేదికను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.

## మార్కెట్ కమిటీ చైర్మన్‌గా చెంచయ్య నాయుడు మరోసారి ఎన్నికు ఘన సన్మానం



**శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు:**
**రిపోర్టర్ : మునిరత్నం**
శ్రీకాళహస్తి నియోజకవర్గ శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి ఆశీస్సులతో మార్కెట్ కమిటీ చైర్మన్‌గా రెండవసారి ఎన్నికైన రంగనేని చెంచయ్య నాయుడుని పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సుధాకర్, కుట్టుముల్ల, చంద్ర, రాము, చంద్రశేఖర్ తదితర పార్టీ నాయకులు పాల్గొని చెంచయ్య నాయుడు గారికి శాలువా కప్పి అభినందనలు తెలిపారు. ప్రజల అభివృద్ధి కోసం తన సేవలను మరింత బలోపేతం చేస్తానని చెంచయ్య నాయుడు గారు ఈ సందర్భంగా పేర్కొన్నారు.పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# ప్రారంభించి మూడేళ్లు పూర్తయ్యేందుకు ఎన్నాళ్లు??

**- గిరిజన సంక్షేమం పై ఇంత నిర్లక్ష్యమా.**
**- నిధులు విడుదల చేసి నిర్మాణం పూర్తి చేయండి**
**- స్థానీకులకు ఉపాధి కలుగుతుంది.**
**- బీసీవై పార్టీ జిల్లా అధ్యక్షులు( రైతుసంక్షేమసంఘం రాష్ట్రప్రధానకార్యదర్శి) రాజన్**



**గాయత్రి వార్తలు**
గిరిజన సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని చేస్తున్న ప్రకటనలలో లక్ష్యం కనిపించడం లేదని బీసీవై పార్టీ జిల్లా అధ్యక్షులు కిలో రాజన్ అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 2022 లో సుమారుగా 3.5 కోట్లతో కాఫీ పిల్పింగ్ యార్డ్ ల్లనిర్మణాలమొదలపెట్టారు,జి కె వీధి,చింతపల్లి,జి మాడుగులలో నిర్మాణాలు చేపట్టగా చింతపల్లి మాత్రమే పుర్తయి మిగిలిన రెండు అర్ధాంతరంగా నిలిచిపోయి దీనిపై స్థానికనాయకులు గానీ అధికారులు గానీ అందుకు పట్టించుకోవటం లేదు,వెంటనే నిధులు కేటాయించి నిర్మాణాలు పూర్తి చేయాలి.తద్వారా స్థానిక రైతులకు మేలు కలుగుతుంది,కొంత మంది యువతకు ఉపాధి దొరుకుతుంది,,కావునా ఐటీడీఏ పిఓ ,జిల్లా కలెక్టర్ చొరవతీసుకొని తక్షణమే పూర్తి చేయాలి,ఎటువంటి చిన్నతరహా పరిశ్రమలు ఏర్పాటుచేసి గిరిజన యువతకు ఉపాధి చూపి వలసలను అరికట్టాలనిఅన్నారు,గిరిజనప్రాంతంలో ఐటీడీఏ ద్వారా అనేక ఉపాధి మార్గాలు ఉన్నప్పటికి అధికారులు గానీ ప్రజాప్రతినిధులు గానీ ఎలాంటి పరిశ్రమలమీద బాధ్యత వహించకపోవడ మైదానప్రాంతంలో ఎం వల్ల ఏంటోమంది మైదానప్రాంతంలో,చేపల చెరువుల్లో,ఎటుకాబట్టిలో వీ వీడ ద కంపెనీల్లో వెల్లి విగత తా జీవులుగా తిరిగి వస్తున్నారని ఆ వేదన వెక్తం చేసారు,అనేకసంఘటనలు తరుచుగా జరుగుచున్నా ప్రజా ప్రతినిధులకు జాలిలేకపోవడం విడ్డూరమన్నారు,పార్టీ లకు డబ్బుకొట్టేదడ%శీ% ఎప్పటిక నాయకులు పార్టీలకు అతీతంగా ఎగోలను పక్కనపెట్టి ఇక్యమత్యంతో పనిచేస్తే అభివృద్ధి, ప్రజలకు మేలుజరుగుతుందని కోరారు,కోలకణి కామేశ్వరా వు కొర్ర సముయేలు,పాల్గొన్నారు

# మన్యం సిగలో కొండమల్లే ఈ రమ్యశ్రీ..

**- ఝాన్సీ లక్ష్మీబాయి గా అబ్బుర పరిచిన రమ్యశ్రీ**

**గాయత్రి వార్తలు**
మన్యంలోని అడవుల్లో పుట్టిన అందాలు కొండమల్లెల సుగందాలు, కీచురాళ్ళ సవ్వడులు ప్రకృతికే సొంతం అవుతుందనేది జగమెరిగిన సత్యం. అటవీ ప్రాంతంలో ఉన్న గ్రామాల సమ్మె పొనగల పూమాలల సుగందాలు ఆ గ్రామస్తులకు చేరుతుంటాయి అనేది నగ్నసత్యం. అలానే సభ్యస సమాజానికి అందని అటవీ ప్రాంతంలో గల గ్రామాల్లో పుట్టి పెరిగిన చిన్నారుల లో గల కళా నైపుణ్యం అడవి కాచిన వెన్నెలల మారడం అందరికీ తెలిసిన విషయమే. కానీ అటువైపు ప్రాంతంలో ఉన్న చిన్నారుల లో గల ప్రతిభను వారిలో గల నైపుణ్యాన్ని సభ్యసమాజానికి అందించేందుకు కృషి చేస్తుంటారు కొందరు ఉపాధ్యాయులు. అటువంటి ఉపాధ్యాయులను అభినందించక తప్పదు.అల్లూరి జిల్లా ముంచంగిపుట్టు మండలం సెల్లుంపుట్టులో అయిదో తరగతి చదువుతున్న కిలో రమ్యశ్రీ స్వాతంత్ర్య సమర యోధురాలు ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి ని పురస్కరించుకుని ఆ పాఠశాల లో ఏకపాత్రాభినయం లఘు నాటిక ప్రదర్శన జరిగింది.రమ్యశ్రీ తలపాగా ధరించి కత్తి చేత భూని ఝాన్సీ లక్ష్మీబాయి వేషధారణలో చేసిన డైలాగ్



డెలివరీ విశేషంగా ఆకట్టుకుంది.తమ హావబావాలుతో అబ్బుర పరిచింది.ఆ సన్నివేశాన్ని తిలకించిన తోటి విద్యార్థులు చప్పట్లు చరుస్తూ రమ్యశ్రీ కి అభినందనలు తెలిపారు.ఉపాద్యాయులు, తల్లిదండ్రులు ఆ చిన్నారి నటనకు ఫిదా అయిపోయారు. ఇటువంటి చిన్నారులకు శిక్షణ ఇచ్చి మరింత ప్రోత్సహిస్తే ఉన్నత శిఖరాలను అధిరోహించడమే కాకుండా మన్యం ప్రాంతానికి మంచి పేరు తీసుకువచ్చే అవకాశాలు లేకపో. దిశలో ఉన్నతాధికారులు స్వచ్ఛంద సంస్థలు శ్రద్ధ చూపాలని ముందుకు రావాలని ఈ ప్రాంతీయులు కోరుతున్నారు.

## ఇద్దరు హెూంగార్డుల మధ్య గొడవ.

**- కఠిన చర్యలు తీసుకున్న ప్రకాశం ఎస్పీ!**

**గాయత్రి వార్తలు**



క్రమశిక్షణ ఉల్లంఘనకు పాల్పడ్డ ఇద్దరు హెూంగార్డులను విధుల నుంచి తాత్కాలికంగా తప్పిస్తూ ఎస్పీ హర్షవర్ధన్ రాజు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. పెద్దారవీడుకు చెందిన హెూంగార్డ్ యాసిన్, దోర్నాలకు చెందిన ప్రశాంత్ కుమార్, వెలిగండ్లకు చెందిన బాలసుబ్రమణ్యం విధుల నిమిత్తం 19న ఒంగోలుకు వచ్చి విశ్రాంతి కోసం గదిని తీసుకున్నారు. ప్రశాంత్, సుబ్రహ్మణ్యం గొడవ పడగా, ఇద్దరిపై క్రమశిక్షణ చర్యలు తీసుకున్నారు.

## వైసీపీ ఇన్చార్జ్ దద్దాలకి ఆహ్వాన పత్రిక అందించిన స్వాములు



**గాయత్రి వార్తలు**
పట్టణంలోని కొత్తూరు లో వేంచి ఉన్న అభయాంజనేయ స్వామి దేవస్థానం నందు ఈనెల 25, 26 27 తేదీల పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఆ విషయంపై మాల ధరించిన స్వాములు వైసిపి కార్యాలయంలో వైసిపి ఇన్చార్జ్ దద్దాల నారాయణను మాల ధరించిన స్వాములు మర్యాదపూర్వకంగా కలిసి పై కార్యక్రమాలను హాజరు కావాల్సిందిగా ఆహ్వాన పత్రికను అందజేయడం జరిగింది. 25వ తేదీన సాయంత్రం 6 గంటలకు పడిపూజ కార్యక్రమం 26వ తేదీన స్వామివారి ఊరేగింపు 27వ తేదీన అన్నదాన కార్యక్రమాలకు హాజరుకావాలని ఆయనని మాల ధరించిన స్వాములు కోరడం జరిగింది. ఈ సందర్భంగా వైసిపి ఇన్చార్జ్ దద్దాల నారాయణ సానుకూలంగా స్పందించి హాజరవుతానని స్వాములకు హామీ ఇవ్వడం జరిగింది.

## కేసుల నవనీకరణ పై అవగాహన

**గాయత్రి వార్తలు**
పోలీస్ స్టేషన్లలో గల కేసుల నవనీకరణ ఎఫ్ఐఆర్ జీడీ ఎంట్రీ లపై తప్పులు తడకలు లేకుండా నిర్వహించాలని డి.ఎస్.పి సాయి ఈశ్వర్ యశ్వంత్ ఆదేశించారు.కనిగిరి డీఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్ , కనిగిరి సబ్%-%డివిజన్ పరిధిలో ఉన్న మొత్తం 9 పోలీస్ స్టేషన్ల రైటర్లు, అలాగే కనిగిరి, పామూరు, కొండాపి సర్కిళ్ల ఇన్‌స్పెక్టర్ రైటర్లకు వివరమైన సూచనలు అందించారు. స్టేషన్ రికార్డులు, ఎఫ్ఐఆర్/ జీడీ ఎంట్రీలు, కేసు డైరీల నవీకరణ, కోర్టు పత్రాల సిద్ధీకరణ, పెండింగ్ ఫైళ్ల క్రమబద్ధీకరణ వంటి అన్ని పరిపాలనా బాధ్యతలను క్రమబద్ధంగా, తప్పులు లేకుండా నిర్వహించాలని ఆయన ఆదేశించారు.స్టేషన్‌లలో ఉన్న పెండింగ్ అంశాలను త్వరితగతిన పూర్తి చేయడం, పై అధికారుల సూచనలను ఖచ్చితంగా అమలు చేయడం, ప్రజలకు వేగవంతమైన పారదర్శక సేవలు అందించేందుకు రైటర్లు అత్యంత నిబద్ధతతో వ్యవహరించాలని డీఎస్పీ ప్రత్యేకంగా సూచించారు."





## బొగనంపాడు లో రెండో విడత స్వామిత్వ

**గాయత్రి వార్తలు**



పొన్నలూరు మండలం భోగనంపాడు గ్రామపంచాయతీలో గల సచివాలయం భవనములలో శుక్రవారం రెండో విడత స్వామిత్వ ప్రత్యేక గ్రామసభ" నిర్వహించారు.ఈ గ్రామ సభలో గ్రామంలో ఉన్న 924 పి పి ఎం లలో, డిప్యూటీ ఎంపీడీవో సమక్షంలో 324 పి పి యం లు చదివి వినిపించారు.ఈ సందర్భంగా పి పి యం ల అభ్యంతరాలను అనక్సర్%-×××% లో, అనుకూలతను అనేక్సర్%-××% రిజిస్టర్‌లో నమోదు చేస్తారని తెలియజేశారు.ప్రత్యేక గ్రామసభలో డిప్యూటీ ఎంపీడీవో సాంబాయ్య , పంచాయతీ కార్యదర్శియూ. సుబ్రహ్మణ్యం , సర్పంచ్ బడుగు సత్యకుమార్ , ప్రజా ప్రతినిధులు పిల్లి. వెంకటనారాయణరెడ్డి , డబ్బుగొట్టు. వెంకటేశ్వర్లు, పిల్లి బ్రహ్మారెడ్డి, పొన్నగంటి సుబ్బారావు , సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

